# టీఎస్‌పీఎస్సీ రికార్డు!

- 12 గంటల వ్యవధిలో ఏఎంఓఈ పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తి..
- 43 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక.. వెబ్‌సైట్‌లో వివరాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) రికార్డు సృష్టించింది. రవాణాశాఖలోని 43 అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఏఎంఓఈ) పోస్టులను పారదర్శకంగా స్వల్ప సమయంలో భర్తీ చేసి అరుదైన గుర్తింపు పొందింది. 12 గంటల వ్యవధిలోనే ఇంటర్వ్యూలు పూర్తి చేసి తుది ఎంపిక జాబితాలను కూడా వెబ్‌సైట్‌లో పొందుపర్చి ప్రత్యేకతను చాటుకున్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 6 వేల మంది 45 ఏఎంవీఐ పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అదే ఏడాది నవంబర్ 8న ఆన్‌లైన్లో నియామక పరీక్షను టీఎస్‌పీఎస్సీ నిర్వహించింది. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం 1:2 నిష్పత్తిలో అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూ ప్రక్రియను మొదలుపెట్టింది. అదేరోజు రాత్రి 10.30 గంటలలోపు ఎంపిక ప్రక్రియను కూడా పూర్తిచేసేసింది. నాలుగు ప్రత్యేక బోర్డుల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థులకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్‌లు, మెడికల్ నివేదికలను వెనువెంటనే తెప్పించుకొని తుది ఎంపిక ప్రక్రియను పూర్తి చేసింది. 43 పోస్టులకు గాను 1:2 పద్ధతిలో 87 మందిని ఇంటర్వ్యూ చేసింది. 43 మందిని ఎంపిక చేయగా.. బీసీ (ఈ) కేటగిరీకి చెందిన అభ్యర్థి లేకపోవడంతో ఆ పోస్టును భర్తీ చేయలేదు. ఇంటర్వ్యూలు నిర్వహించిన రోజే తుది ఫలితాన్ని కూడా ప్రకటించడం ద్వారా అవకతవలకు అవకాశంలేకుండా పూర్తిపారదర్శకంగా ఏఎంఓఈ నియామకాల ప్రక్రియను పూర్తి చేసినట్లయ్యింది.